
# నవభూమి

## జిల్లా అనుబంధం

23 ఆగస్టు,2025 శనివారం పేజిలు:7

www.epaper.navabhoomi.in



# ప్రపంచానికే ఆదర్శంగా అద్భుత నిర్మాణం

- తెలంగాణ ఖ్యాతిని పెంచేలా యూనివర్సిటీ నిర్మాణం
- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశానికి తలమానికంగా నిలవాలి
- అత్యాధునిక సౌకర్యాలతో 300 ఎకరాలలో నిర్మాణం
- అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ ప్లాన్
- త్వరలోనే సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక
- అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** ప్రపంచానికే డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని (కొత్తగూడెం) ఆదర్శంగా నిర్మించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ప్రముఖ ఆర్కిటెక్ ఉష రూపొందించిన కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్ ను వైస్ ఛాన్స్ లర్ యోగితారాణా ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో, అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ నిర్మించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్ ను రూపొందించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టల్లు, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను ముఖ్యమంత్రికి త్వరలోనే చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లను ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ఈ విషయమై భద్రాద్రి కొత్తగూడం కలెక్టర్ తో మాస్టర్ ప్లాన్ గురించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనాలలోనే తాత్కలికంగా తరగతులు నిర్వహించాలని, హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాలలో యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని.. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికంగా ఆకర్షనీయమైన



డిజైన్లతో దీనిని నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ 300 ఎకరాల విశాల ప్రాంతంలో రూపుదిద్దుకోని, అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా వేలాది మంది యువ శాస్త్రవేత్తల దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణంతో వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు. ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు చాటేలా మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి విశ్వవిద్యాలయంగా మార్చడంలో, బిల్లు ఆమోదించడంలో తుమ్మల చూపిన చొరవ మరువలేనిది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పేలా విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల అలుపెరుగని పోరు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వాన్నం 3

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి కూనంనేని ఎన్నిక



**కొత్తగూడెం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంకు చెందిన కూనం నేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నికయ్యారు. మేడ్చెల్ జిల్లా గాజు లరామవరంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కూనంనేని ఎన్నిక య్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై ఎమ్మెల్యేగా గెలిచారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా గడిచిన మూడేళ్లలో రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మేడ్చెల్, మహబూబాబాద్ జిల్లాలో అనేక భూపోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమిని పంపిణి చేశారు. వామపక్షం నుంచి ఒకేఒక్క శాసనసభ్యుడిగా ఉన్న కూనంనేని అసెంబ్లీ సమావేశాల్లో అయన చేసిన ప్రసంగాలు, సమస్యల ప్రస్తావన కూనంనేనికి వివిధ వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. 2023 లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలుపొందడంలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గెలిపించడంలో అయన కీలకపాత్ర పోషించారు. కూనంనేని రెండో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు.

# రూ.2 కోట్ల విలువచేసే గంజాయి పట్టివేత

**టేకులపల్లి ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** సిసిఎస్, టేకులపల్లి పోలీసులు కలిసి 425 కిలోల గంజాయిని భారీ స్థాయిలో పట్టుకున్నారు. దీని విలువ రూ.2 కోట్ల 12 లక్షల ఉంటుంది. ఈ మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఇందుకు సంబంధించిన వివరాలను శు క్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సిసిఎస్, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా గురువారం సాయంత్రం టేకులపల్లి మండల పరిధిలోని వెంకిటియా తండా సమీపంలో రోడ్డుపైన వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ గంజాయి పట్టుబడింది. ఈ భారీ గంజాయిని లారీలో తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. లారీలో గంజాయిని ఒరిస్సా నుంచి భద్రాచలం పాల్వంచ మీదుగా రాజస్థాన్ తరలిస్తున్న క్రమంలో పోలీసులకు పట్టుబడింది. లారీలోని క్యాబిన్, సీట్ల కింద ఈ గంజాయిని దాచిపెట్టడం జరిగింది. గంజాయిని తరలిస్తున్న ప్రభువులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ పోలీసులకు పట్టుబడగా, మిగతా ఇద్దరూ రాంబాబు, నారాయణ గుర్జర్ పోలీసులకు చిక్కకుండా పరారయ్యారు. పోలీసులకు చిక్కిన ఇద్దరూ నిందితులతో పాటు మిగతా ఇద్దరూ మొత్తం నలుగురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై శ్రీకాంత్, సిసిఎస్ సిబ్బంది సిఐ రమాకాంత్, ఎస్ ఐ ప్రవీణ్ పాల్గొన్నారు. కాగా భారీ స్థాయిలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడం పట్ల సిసిఎస్, టేకులపల్లి పోలీసులను డిఎస్పి చంద్రభాను అభినందించారు.



# సీనియర్ కాంగ్రెస్ నేత చల్లా వెంకటరెడ్డి పటేల్ మృతి



**చింతకాని, నవభూమి, ఆగస్టు 22:** మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గ్రామ మాజీ పోలీస్ పటేల్ చల్ల వెంకటరెడ్డి అలియాస్ పటేల్ వెంకటరెడ్డి అనారోగ్య కారణంతో శుక్రవారం మృతి చెందారు. పటేల్ వెంకటరెడ్డి భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. వెంకటరెడ్డి మనవడు చల్లా భద్రారెడ్డిని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మండల నాయకులు ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, బొప్పారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే అలీం, నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున, ఇనుకుళ్ళ నాగసురారెడ్డి, అలవాల జనార్దన్ రావు ,వాకా కనకా రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు వత్సవాయి జానకి రాములు, సిపిఐ నాయకులు మండే రామలింగయ్య, మండే కృష్ణయ్య చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, నకులూరి సొందులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

# పందిళ్ళపల్లిలో చోరీ



**చింతకాని, నవభూమి, ఆగస్టు 22 :** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వత్సవాయి వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు రోజుల క్రితం ఖమ్మంలో ఉన్న తన కూతురు దగ్గరకు వెళ్లాడు. ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించిన చుట్టుపక్కల స్థానికులు వెంకటేశ్వర్లకు సమాచారం అందజేశారు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగిన విషయాన్ని స్థానిక పోలీసులు అందజేశారు. ఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఖమ్మం నుండి క్లూస్ టీం ఫింగర్ ప్రింట్ నమూనాలను సేకరించారు. దొంగలు ఇంట్లోకి ప్రవేశించి 70 వేల నగదు తో పాటు వెండి పట్టీలు ,బంగారపు ఉంగరము, బంగారపు నల్లపూసల తాడు అపహరణకు తెలియజేశారు. సుమారు మూడు లక్షల రూపాయల వస్తువులు చోరీ గురయ్యాయని బాధితులు పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ- వ్యక్తి మృతి



**గార్ల, నవభూమి, ఆగస్టు 22:** గార్ల మండలం తిర్లాపురం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గార్లకు చెందిన మత్స్యకారుడు మృతి చెందాడు. గార్ల బెస్త బజారుకు చెందిన బాదం సురేందర్ (47) చేపల వేటకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఏ టి ఎం లలో నగదు జమ చేసే వాహనం ఢీకొట్టింది. దీంతో సురేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల పోలీసులు తెలిపారు.

# లింగగూడెం ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

- శిథిలావస్థలో ఉన్న భవంతిలో తరగతులు
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు









**గుండాల ఆగస్టు 22 నవభూమి:** లింగగూడెం లోని ప్రాథమిక పాఠశాల సమస్యల నిలయంగా మారిందని తెల్సుకున్న పి.డి.ఎస్.యు గుండాల మండల కార్యవర్గం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పి.డి.ఏస్.యు జిల్లా నాయకుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ లింగగూడెం లోని ప్రాథమిక పాఠశాల సమస్యల నిలయంగా మారిందని, పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉంది. వారం రోజులుగా కురిసిన వర్షాలకు భవనం దెబ్బతిని భవనం మొత్తం కరెంట్ షాక్ వస్తుంది. దీనివల్ల అందులో చదువుకునే పసి పిల్లలు కరెంట్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద 8లక్షల రూపాయలు పాఠశాలకు విడుదలైనప్పటి అరకొర పనులు చేసి చేతులెత్తేశారు. 33 మంది విద్యార్థులు చదుతున్నా పాఠశాలలో నాలుగు గదులు మాత్రమే ఉన్నాయి. అందులో రెండు గదులను గ్రామపంచాయితీ పేరుతో ఆక్రమించారు. దీనివల్ల అబం శుభం తెలియని పసిపిల్లలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మారుమూల ఆదివాసీ ప్రాంతం కావడంతో అధికారుల పర్యవేక్షణ కూడా కరువైంది. శిథిలావస్థలో ఉన్న భవంతి కూలి విధ్యార్థుల ప్రాణాలు పోయే పరిస్తితి కూడా ఉంది. తక్షణమే లింగగూడెం ప్రాథమిక పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, నూతన భవనాన్ని నిర్మించాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఏస్.యు గుండాల మండల నాయకులు లోకేష్ కుమార్, హేమంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరించాలి: బిజెపి

**గుండాల ఆగస్టు 22 నవభూమి:** గుండాల మండలంలో బిజెపి గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి గుండాల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. బీజేపీ ఇల్లెందు ఇంచార్జీ బాలగాని గోపి కృష్ణ మాట్లాడుతూ గుండాల మండలంలో పోడు భూములకు పట్టాలను మంజూరు చేయాలని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన గిరిజన సాగుదారులు పెద్ద సంఖ్యలో ఇప్పటికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.

అర్హత ఉన్న అన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, రేషన్ కార్డులు జారీ చేయనందున దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్) అనేక కుటుంబాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) నుండి మినహాయించబడ్డాయి. ప్రభుత్వ విధానానికి అనుగుణంగా అర్హత ఉన్న అన్ని కుటుంబాలను పిడిఎస్ కిందకు తీసుకురావడానికి ప్రత్యేక నమోదు మరియు ధృవీకరణ డ్రైవ్‌ను చేపట్టాలి. ఆశ్రయం లేని కుటుంబాలకు ఇందిరమ్మ గృహ యూనిట్లను కేటాయించాలి. అనేక పేద కుటుంబాలు గృహనిర్మాణం లేకపోవడంతో తీవ్ర సామాజిక-ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయి. ఇందిరమ్మ పథకం కింద పెండింగ్‌లో ఉన్న గృహనిర్మాణ కేసులను పరిష్కరించి, ముందస్తు అమలు కోసం ప్రాధాన్యతా క్రమంలో కేటాయింపులను మంజూరు చేయాలి. ఉపాధి హామీ కింద పెండింగ్ వేతన బిల్లుల త్వరిత పరిష్కారం చేయాలి. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న అనేక మంది కార్మికులు వేతన బిల్లులు క్లియర్ కాకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ఫైళ్లను ఫాస్ట్ ట్రాక్ మోడ్‌లో ప్రాసెస్ చేసి, మరింత ఆలస్యం చేయకుండా వేతన పంపిణీని అమలు చేయాలని కోరారు. అకాల వర్షాల వల్ల పంట నష్టానికి అంచవేసి నష్ట పరిహారం ఇవ్వాలి.



ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. సమర్థులైన అధికారులతో వెంటనే పంట నష్ట గణన సర్వేలు నిర్వహించి, సహాయ నిబంధనల ప్రకారం ఎక్స్‌గ్రేషియా పరిహారాన్ని మంజూరు చేయాలని వినయంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో నోటిఫైడ్ ధరలకు యూరియా ఎరువుల తగినంత సరఫరా ఉండేలా చూసుకోవడం ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులు యూరియా కొరతను ఎదుర్కొంటున్నారు. అందరు రైతులకు సరసమైన, నోటిఫైడ్ ధరలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉండేలా చేయాలి. అని కోరారు ఈ కార్యక్రమం లో గుండాల బీజేపీ గుండాల మండల అధ్యక్షులు సోలం సతీష్, రమేష్, నరేష్, గోపికృష్ణ, నర్సింహారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుక, వృద్ధాశ్రమంలో అన్నదానం





**భద్రాచలం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి-** మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా భద్రాచలం మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్, చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సరోజిని అనాథాశ్రమం లోని 150 మంది అనాథలు, వృద్ధులకు అన్నదానం చేసి కేక్ కట్ చేసి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమాని శ్రీనివాస్ మాట్లాడుతూ చలన చిత్ర రంగంలో ఒంటరిగా వచ్చి అందరిలో నిలబడి తన కుటుంబానికే ఆసరాగా కాకుండా యావత్ భారత దేశంలో ఉన్న చిరంజీవి అభిమానులకు అండగా నిలిచిన, నిలుస్తున్న చిరంజీవి అందరికీ ఆదర్శమని చిరంజీవి అభిమాన సంఘాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజనీ టాప్ తాళ్లపూడి రాము, ఆయుర్వేదిక్ శ్రీనివాస్, ఆదిబాబు, పోకల శ్రీనివాస్, సురేష్, నాగు, అశోక్, గోపి, మంగరాజు, చినబాబు, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ లైన్స్ క్లబ్‌లో గొల్లగూడెంలో ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్, నిర్ధారణ పరీక్షలు



**తల్లాడ, నవభూమి, ఆగష్టు 22:** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం నాడు ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్, నిర్ధారణ పరీక్షలు 65 మందికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గొల్లగూడెం నందు ఉచిత పరీక్షలు చేయించుకున్న వారిలో ఇద్దరికీ బిపి, షుగర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ లోకి వెళ్లి పరీక్ష చేయించుకొని మందులు వాడాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి సభ్యులు గుడిపల్లి బాలకృష్ణ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏనుకూరులో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**ఏనుకూరు నవభూమి, ఆగష్టు 22:** మండల కేంద్రమైన ఏనుకూరులో సినీ నటుడు,పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ కొనిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మున్నూరు కాపు సంగం సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్లో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీవి చిన్ననాటి నుండే ఎంతో కష్టపడి చదువుకొని ముందుకు వచ్చారని అన్నారు. చదువుతోపాటు సినిమా రంగంలోకి వచ్చి హీరోగా నటించి తనదైన శైలిలో ఎన్నో సినిమాలు చేశారని గుర్తు చేశారు. సినిమా రంగంలో ఎంతో పేరు తెచ్చుకోవడంతో పాటు ఎంతోమంది కళాకారులను సినిమా రంగానికి పరిచయం చేసిన ఘనత చిరంజీవికే దక్కిందన్నారు. సినిమా రంగం తో పాటు రాజకీయ రంగంలో సైతం రాణించారని గుర్తు చేశారు. ఆయన నటించిన ఎన్నో సినిమాలకు అవార్డులు పొందారని కొనియాడారు. సినిమా రంగంతో పాటు బ్లడ్ బ్యాంకు పెట్టి పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని. దీంతో గుర్తించిన ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘ నాయకులు ఆవుల నరసయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, ఆది నరసింహారావు, గిద్దగిరి సత్యనారాయణ, పొట్లంపల్లి శ్రీనివాసరావు, పాశం వెంకటేశ్వర్లు, పాశం వెంకన్న, వారణాసి నాగేశ్వరరావు, అప్పికట్ల నాగేశ్వరరావు, యాస చంద్రరావు, బండారి అప్పారావు,సిద్ధంశెట్టి రవీందర్, ముదిగొండ నాగేశ్వరరావు, రాయల నరసింహారావు, పోతుల సైదులు, కూరాకుల రమేష్, నిమ్మల నరేందర్, పాశం భరత్, కొవ్వూరి మహేష్, పాశం చిన్న భరత్, కొవ్వూరి అశోక్, బండారి ఉదయ్, నిమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వాన్నం

## ■ ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏన్కూరు, నవభూమి, ఆగస్టు 22 :** గత ప్రభుత్వ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వానంగా మారాయని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలో శుక్రవారం తొమ్మిది లక్షలతో నిర్మాణం చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను గురించి గానీ పేద ప్రజల కష్టాలు గురించి గానీ పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒకవైపు పేద ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రోడ్ల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేటాయించిందని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీంతోపాటు ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేషగిరిరావు ఎంపీడీవో జి వి ఎస్ నారాయణ ఏ ఈ అనూష ఎస్ఐ రఫీ మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ నాయకులు బర్ర రాజశేఖర్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్,మేడ ధర్మారావు,భూక్యాలాలు, వాసిరెడ్డి నాగేశ్వరరావు,లచ్చి రామ్ నాయక్, వీరు నాయక్ బానోత్ రామారావు, వరశంకర్ ప్రసాద్, మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు రకాల పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో సురేష్ బాబు







**తల్లాడ, నవభూమి ,ఆగష్టు 22:** తల్లాడ గ్రామపంచాయతీలో ఈరోజు స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సురేష్ బాబు కొన్ని పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టడం జరిగింది. అదేవిధంగా. ఫ్రైడే డ్రై డే లో భాగంగా పంచాయతీలో జరిగే పలు రకాల పనులను పరిశీలించి పనులలో లోపాలు లేకుండా పంచాయతీ సెక్రెటరీ లతో నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంప్ లను కూడా సందర్శించి ఆశా వర్కర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే రిపోర్ట్ లను ఉన్నతాధికారులకు అందించి విష జ్వరాలు ప్రజల కుండా ఎక్కడికి ఎక్కడికి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. జరిగిపోయిన రోజుల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల విష జ్వరాలు రాకుండా మురుగునీరు ఎక్కడ ఆగకుండా కాకుండా తగు చర్యలు తీసుకొని పంచాయతీ పరిధిలో సెక్రటరీతో పాటు ఉండి గ్రామంలో బ్లీచింగ్ చల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోతే గ్రామంలో వెలుగు చూడని అభివృద్ధి



**బూర్గంపాడు ఆగస్టు 22 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామం ముంపు ప్రాంతాలలో ఒకటి. ఈ గ్రామంలో సరైన అభివృద్ధి లేక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పంచాయితీ అధికారులు. నాకెందుకు ప్రజలు ఏలా చస్తే అన్నట్లు వ్యవహరిస్తున్న పంచాయితీ సెక్రటరీ. ప్రజా సమస్యలను ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పారిశుద్యం పనులు లేక ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుకోవడం ఎంతవరకు సబబు అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం అధికారులు పనిచెయ్యడం మానేసి వారి సొంతపనులు చెయ్యడం వలన పారిశుధ్యం ఎక్కడిక్కడే పేరుకు పోయి అశ్వత్థతకు కారణం అవుతుంది. మురికి నీరు ఎక్కడి గుంటల్లో నీరు అక్కడే నిల్వ వుండి దోమలు పెంపకం ఎక్కువై అధిక సంఖ్యలో ఉత్పత్తి పెరిగి ప్రజలకు అందుబాటులో ఉండి వారిని ప్రభుత్వ హాస్పిటల్ సిఫార్సు చేస్తున్నవి. ఇండ్లముందు మురికి నీరు గోధావరిలా పొంగుతున్న వైనం. అయినా నాకెందుకులే నాకు అవసరం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మరి పార్టీ నాయకులైతే కంటికే కనబడటం లేదు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమాలకు హడావిడి చేసే నాయకులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పేరుకే మేమున్నాము అన్నట్లు సొంతపోకడలు పోతున్నారు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ ఇప్పటికైన మోతే గ్రామాన్ని అభివృద్ధి చెయ్యండి సారు, మా గ్రామాన్ని ఒక్కసారి సందర్శించండి సారూ అని మోతే గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## తెలంగాణ సమాచార శాఖ ఫోటో పోటీల్లో రాజేష్ రెడ్డికి కన్సొలేషన్ బహుమతి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23 :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం, సమాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో హైదరాబాద్‌కి చెందిన ప్రతిభావంతుడైన ఫోటోగ్రాఫర్ శ్రీ ఎన్. రాజేష్ రెడ్డి కన్సొలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. ఈ అవార్డును ఆయన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి చి. ప్రియాంక, ఐఏఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లలో సృజనాత్మకతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సమాచార, పౌర సంబంధాల శాఖ ఈ పోటీలను నిర్వహించింది.

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలోని డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోండి

### మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**పాల్వంచ ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** ఎంపీసి, బైపీసి పూర్తి చేసిన యువతి, యువకుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ యేడాది నుంచి ప్రవేశపెడుతున్న బీఎస్సీ (జియాలజీ), బీఎస్సీ (ఎన్విరాన్మెంటల్ సైన్స్) డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా స్థాపించబడిన ఈ యూనివర్సిటీలో 3ఏళ్ళ డిగ్రీ ప్రవేశాలు పొందే విద్యార్దులకు ఉచిత హాస్టల్ సౌకర్యం, పారిశ్రామిక సందర్శనలు, లైబ్రరీ, ల్యాబ్‌లు, విశాలమైన తరగతి గదులు, నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందన్నారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్దులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మన దేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, ఓసి, మైనారిటీ విద్యార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన విధ్యార్దులు ఈ నెల 26వ తేదీ వరకు యూనివర్సిటీలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాల కొరకు 9985137137, 8500378531 నంబర్‌లలో సంప్రదించాలని కోరారు

## కట్టలేరు ప్రాజెక్టువద్ద గుర్తుతెలియని మృతదేహం



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 22 :** మండల పరిధిలోని కట్టలేరు ప్రాజెక్టులో గంగదేవరపాడు వద్ద గుర్తు తెలియని పురుషుని మృతుదేహాన్ని శుక్రవారం గుర్తించడం జరిగిందని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.మృతుని వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాలు మధ్య కలిగి ఉంటుందని, ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తించిన యెడల వివరాలను ఏర్రుపాలెం పోలీస్ వారికి తెలపాలన్నారు.ఎరుపాలెం ఎస్సై సెల్ నెంబర్ 8712659164,పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659165.

## నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగష్టు 22:** శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.1 లో నివాసం ఉంటున్న తూము అంజయ్య పై ఒక స్థలం విషయంలో శ్రీరామ్ నగర్ 9వ నెంబర్ లైన్ కి చెందిన తన్నీరు శ్రీను మరికొందరితో కలిసి గురువారం కత్తి తో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఖానాపురం హవేలీ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు తన్నీరు శ్రీనుని శుక్రవారం అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరిచి రిమాండ్ కు తరలించి నట్లు ఎస్ఐకే మోహన్ బాబు తెలిపారు.

## విశ్వవిద్యాలయం పీఆర్‌వో బాధ్యతల నుంచి వైదొలిగిన ప్రసన్న

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :**గత రెండేళ్లుగా విశ్వవిద్యాలయానికి అదనపు బాధ్యతగా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్‌వో)గా వ్యవహరిస్తున్న డాక్టర్ పీ. ప్రసన్న తన పదవికి రాజీనామా చేశారు. విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం ఆయన ఈ బాధ్యతల నుంచి వైదొలిగినట్లు అధికారి కంగా ప్రకటించారు. ఆయన స్థానంలో జి. శ్రవణ్ కొత్త పీఆర్‌వోగా నియమితుల య్యారు. ఇకపై విశ్వవిద్యాలయానికి సంబంధించిన వార్తా సమాచారాన్ని శ్రవణ్ అందిస్తారని వెల్లడించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

- ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ■ మణుగూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మణుగూరు ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ గారు సూచించారు. తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.

భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని,





ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత,





భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి

- ■ పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగష్టు 22:** శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్
ఆన్లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు..

గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.inలో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి.

విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి.

గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు, నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలి.

వర్షంకాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్ తో పాటు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

పశువులు, కోతులు, కుక్కలు గణేష్ మండపాలలోకి రాకుండా నిర్వాహాలు బాధ్యతలు తీసుకోవాలి.

గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల




బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.

మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద వెలిగించే దీపాల విషయంలో తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలి విద్యుత్, తదితర కారణాల వల్ల ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల ఇసుక, నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి. మున్సిపల్, పోలీస్ శాఖ నిర్దేశించిన ప్రాంతాలలో విగ్రహాలు నిమజ్జనం చేయాలి

# కొత్త న్యాయమూర్తులకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరఫున ఘన సన్మానం








**కొత్తగూడెం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయమూర్తులుగా నియమితులైన కాటూరి బిందు, గుగులోతు గిరిజ నాయక్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ కష్టపడి చదువుకుని జీవితంలో ఎదగడం సాధ్యమని, శ్రమిస్తే విజయఫలితాలు తప్పక వస్తాయని, ఈ ఇద్దరు న్యాయమూర్తులు దానికి మంచి ఉదాహరణ అని అభినందనలు తెలిపారు. అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ముందుకు రావడం హర్షణీయమని, ఇద్దరు మహిళలు న్యాయమూర్తులుగా నియమితులవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కే. కవిత, జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జై గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, కే. చిన్నికృష్ణ, అడపాల మహాలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి పనుల జాతర



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు22 :** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలుగ్రామాల్లో అభివృద్ధిపనులకు శంకు స్థాపన,ప్రారంభకార్య క్రమాలను మధిర మార్కెట్కమిటీ చైర్మన్ బండారు నరసింహా రావు ప్రారంభించారు. మండలంలోని బని గండ్లపాడు, రాజులదేవరపాడు, మాము నూరు,ఎర్రుపాలెం గ్రామ పంచాయతీలలో ఇందిరామహిళా శక్తి -ఉపాధి భరోసా క్రింద నిర్మించిన క్యాటిల్ షెడ్ల ను,కమ్యూనిటీ సోక్ పిట్స్ ను ప్రారంభించారు. క్రొత్తగా మంజూరైన క్యాటిల్ షెడ్స్ కుభూమిపూజ చేశారు.2024-25లో పనులుపూర్తి చేసు కున్న లబ్ధిదారులకు చెక్కులు, 2025-26 లో మంజూరైనాపనులకు మంజూరు పత్రాలుఅందించారు. ఉపాధిహామీ పథకంలో ఎక్కువ రోజులు పనిచేసిన సీనియర్ వేజ్ సీకర్స్‌ను,ఎంపీ డబ్ల్యూలకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి డిఆర్డిఏ రామకృష్ణ, ఎంపీడీవో బి సురేంద్ర,ఎంపీవో జి శ్రీలక్ష్మి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,గ్రామ,మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, ఈజీఎస్ సిబ్బంది,ఏపీఓ నాగరాజు,టిఏ లు,గ్రామ కార్యదర్శులు, ఎఫ్ఏ లు,మేట్స్,ఐకేపీ సిబ్బంది,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# భద్రాది జిల్లా నుంచి సీపీఐ రాష్ట్ర కమిటీలో 13 మందికి చోటు

**కొత్తగూడెం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాది కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు ఎన్నిక కాగా జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర కార్యవర్గం నుంచి మరోసారి చోటు దక్కింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికకాగా మరో పదిమందికి రాష్ట్ర సమితీలో చోటు దక్కింది.

జిల్లాకు చెందిన కె సారయ్య, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, వై ఉదయ్ భాస్కర్, ఎస్ డి సలీం, రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్ లు ఎన్నికకాగా సింగరేణి యూనియన్ నాయకుడు మిర్యాల రంగయ్యను రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.



























# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచా అమృతాభిషేకం





**పాల్వంచ టౌన్ ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి ) లో శుక్రవారం దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచా అమృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళ తాళాలకు దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద నుండి అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం, పంచ హారతులు, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయం లోని శ్రీ సరస్వతి, అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచా అమృతములతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

**దేవాలయంలో టెండర్- కం - బహిరంగబిలం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నుండి షాపులు ఇతర లీజులు, లైసెన్స్ హక్కు పొందటానికి షీల్డ్ టెండర్ - కం- బహిరంగ వేలం దేవాదాయ - ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. బేల్ సింగ్ పర్యవేక్షణలో నిర్వహించారు. కొత్త కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్-1,2 లను సరైన పాట రానందున, మిగతా వేలం పాటకు పాట దారులు ఎవరూ రానందున సెప్టెంబర్ 2 రోజున వాయిదా వేశారు. ఈ వేలం పాట లో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీ కుమారి, దేవస్థాన పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి చెవు గాని పాపారావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు,సందుపట్ల రమ్య దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్-నవభూమి:** వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది.

సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్బీ పట్టా పొందారు.

15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





**భద్రాచలం ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం మండలంలో సుభాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు, నాయకులు, కాలనీవాసులు సమక్షంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, భద్రాచలం పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 22 నవభూమి:** రాజాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వినతి పత్రం అందజేశారు. పనులు జాతర కార్యక్రమం లో భాగంగా మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కి స్కూల్ హెడ్ మాస్టర్ చల్లా భాస్కర్ సీసీ రోడ్డు మంజూరు చేయాలని స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, క్రిష్ణారెడ్డి,దుబ్బాకుల,రాము,రత్నంబాబు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా బెక్కంటి

**దుమ్ముగూడెం ఆగష్టు 22 నవభూమి ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా బెక్కంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రభుత్వం గురువారం నిర్వహించిన ప్రమోషన్ లో భాగంగా ఇప్పటి వరకు యఫ్. ఏ. సి. హెడ్మాస్టర్ గా ఉన్న బెక్కంటి అదే స్కూల్ కి గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా నియమితులయ్యారు. శుక్రవారం నాడు పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా అభినందించారు



# మిగుల బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్

- పనుల జాతరలో అభివృద్ధిని సమీక్షించిన ఎమ్మెల్యే రాందాస్





**జూలురుపాడు, ఆగస్ట్ 22 నవభూమి (ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పనుల జాతర 2025 కార్య క్రమాన్ని మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో అంగోత్ విజయ అనే లబ్దిదారు నిర్మించిన అజోల ఫిట్, పశువుల కొట్టం ప్రారంభించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీవో తాళ్లూరి రవి అధ్యక్షతన పనుల జాతర కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పనుల ప్రగతి గురించి వివరించారు.సంక్షేమ పథకాలకు ఏ ఏ శాఖ ఎన్ని నిధులు కేటాయించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి పదహారు వేల కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితి అభివృద్ధి పనులకు సహకరించకపోయినా ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన శక్తి వంచన లేకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయుటలో విజయం సాధించినట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా మంత్రుల సహకారంతో వైరా నియోజక వర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా మండలానికి ఆర్ డబ్ల్యు యస్ శాఖ కు రెండు కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరు వందల ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా,రైతు రుణమాఫీ,రైతు బంధు,తది తర పథకాలు రైతు కూలీలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై బాదావత్ రవి, ట్రాన్స్ కో ఎడిఇ రవి,ఎంపీఓ తులసిరామ్, ఉపాధి హామీ ఏపీఓ రవికుమార్, ఇరిగేషన్ ఏ ఈ మీనా, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ యాస్మీన్,పశు వైద్యాధికారి, గ్రామ ప్రత్యేక అధికారి బద్దులాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేశ్వర్లు,ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, పి ఆర్ ఎ ఈ కార్తిక్ రెడ్డి, హౌసింగ్ ఏ ఈ, ఐ టి డి ఎ ఏ ఈ, గ్రామ కార్యదర్శి హారిక,పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు మంగిలాల్,దుద్దుకూరి మధు, వేల్పుల నరసింహారావు, పొన్నేకంటి సతీష్,పాపిన్ని జనార్ధన్,రోకటి సురేష్,గోపాల రెడ్డి,సపావట్ నరేష్,మల్లెల నాగేశ్వరరావు,లచ్చు,లకావత్ రమేష్,బానోత్ హతీరాం,చింతా జగన్నాథం,చౌఢం నరసింహా రావు,రాంబాబు, ప్రియాంక, లక్ష్మి,తది తరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆలస్యం
- రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందుబాటులో శీతల గిడ్డంగులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రుల సహకారంతో సముచిత స్థానం దక్కింది
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరావు



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 22** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని అతి త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని అతి త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగబోతున్నాయని స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సమచూచిత స్థానం కల్పిస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఎన్నికలు ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ప్రభుత్వం ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పాలను కొనసాగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా గత ప్రభుత్వంలో చేయలేని ఎన్నో పనులను ఇందిరమ్మ ప్రభుత్వం చేపడుతుందని దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా రైతు బీమా భూభారతి మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ మహిళలకు పావలా వడ్డీ రుణాలు రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులు చేసేందుకు ప్రతి ఒక్క పథకం మహిళలకు అనుగుణంగా ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల రైతులకు అతి త్వరలో శీతల గిడ్డంగులను నెలకొల్పుతున్నామని ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మొదలుపెట్టామని మరికొన్ని జిల్లాల్లో మొదలు కాబోతున్నాయని రైతులు పండించిన పంటలను శీతల గిడ్డంగుల్లో నిలువ చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం ఒక ప్రాంతానికి గిడ్డంగులు ఏర్పాటు చేశారని మా ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు సమన్వయం కల్పిస్తూ అన్ని జిల్లాలలో శీతల గిడ్డంగులు ఏర్పాటు అవుతున్నాయని ఆయన అన్నారు. నా జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని కమ్యూనిస్టు భావాల నుంచి బయటికి వచ్చిన నేను కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ వైపు ఉండి కార్యకర్తలను కేడర్ను మనోధైర్యం కల్పిస్తూ పార్టీకి అండదండగా ఉన్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర గిడ్డంగుల శాఖ అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆ పదవిని ఎక్కడ చిన్న పొరపాటు లేకుండా అన్ని ప్రాంతాల రైతులకు ఉపయోగపడే విధంగా శీతల గిడ్డంగులతో పాటు రైతుల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రికి స్థానిక మంత్రులకి తెలియజేసి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేశానని ఆయన తెలిపారు.

# ఆపదలో అప్తమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ లో ఇటీవల ఆకస్మికంగా మరణించిన కోడూరు భాష కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. యాచారం మండలం చిన్నతూండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో 2000-2001లో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు భాష భార్య అనితకు రూ. 55వేలు శుక్రవారం అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్, సీఐలకు మైనింగ్ ఏడి లేఖ





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని స్థానికుల సమాచారంతో రంగారెడ్డి జిల్లా మైనింగ్ ఏడి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు మైనింగ్ ఏడి లేఖ రాశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి సీవీఆర్ కాలేజ్ ఎదురుగా సర్వే నెంబర్ 313లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ మట్టి తరలిస్తున్నారు. హై టెన్షన్ విద్యుత్ స్తంభం కింద ప్రమాదాలు చోటు చేసుకునే విధంగా గోతులు తవ్వుతూ విద్యుత్ చట్టాలను విరుద్ధంగా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. స్థానిక ప్రజల సమాచారం మేరకు మైనింగ్ అడిషనల్ డైరెక్టర్ నర్సిరెడ్డి ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ లకు వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం లేఖ రాశారు.

# పోలీసుల ప్రతిభకు గుర్తింపు: బాలానగర్ ఏసీపీ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం




**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** నేరాల నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అభినందించారు. శుక్రవారం జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. సేవలో నిబద్ధత, అంకితభావం ప్రదర్శించిన పోలీసులకు ఏసీపీ అవార్డులు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో మరింత ఉత్సాహం నింపుతాయన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేసేలా ప్రోత్సాహం కల్పిస్తాయని తెలిపారు.

**హోమ్‌గార్డులకు ప్రత్యేక గౌరవం:**

ఉత్తమ వృత్తి నైపుణ్యం కనబరిచిన బాలానగర్ పోలీస్‌స్టేషన్ హోమ్‌గార్డులు యాదప్ప, విక్రమ్‌లకు ఏసీపీ ప్రత్యేక అవార్డులు అందజేశారు. సమాజ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌కు హాజరైన వారిలో బాలానగర్ డివిజన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు నర్సింహ రాజు, మల్లేష్, శ్రీనివాసులు, నరసింహ పాల్గొన్నారు

# ఏనుకూరులో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు





**ఏన్కూరు నవభూమి ఆగస్టు 22:** మండల కేంద్రమైన ఏనుకూరులో సినీ నటుడు,పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ కొనిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మున్నూరు కాపు సంగం సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్లో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీవి చిన్ననాటి నుండే ఎంతో కష్టపడి చదువుకొని ముందుకు వచ్చారని అన్నారు. చదువుతోపాటు సినిమా రంగంలోకి వచ్చి హీరోగా నటించి తనదైన శైలిలో ఎన్నో సినిమాలు చేశారని గుర్తు చేశారు. సినిమా రంగంలో ఎంతో పేరు తెచ్చుకోవడంతో పాటు ఎంతోమంది కళాకారులను సినిమా రంగానికి పరిచయం చేసిన ఘనత చిరంజీవికే దక్కిందన్నారు. సినిమా రంగం తో పాటు రాజకీయ రంగంలో సైతం రాణించారని గుర్తు చేశారు. ఆయన నటించిన ఎన్నో సినిమాలకు అవార్డులు పొందారని కొనియాడారు. సినిమా రంగంతో పాటు బ్లడ్ బ్యాంకు పెట్టి పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని. దీంతో గుర్తించిన ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘ నాయకులు ఆవుల నరసయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, ఆది నరసింహారావు, గిద్దగిరి సత్యనారాయణ, పొట్లంపల్లి శ్రీనివాసరావు, పాశం వెంకటేశ్వర్లు, పాశం వెంకన్న, వారణాసి నాగేశ్వరరావు, అప్పికట్ల నాగేశ్వరరావు, యాస చందర్రావు, బండారి అప్పారావు,సిద్ధంశెట్టి రవీందర్, ముదిగొండ నాగేశ్వరరావు, రాయల నరసింహారావు, పోతుల సైదులు, కూరాకుల రమేష్, నిమ్మల నరేందర్, పాశం భరత్, కొవ్వూరి మహేష్, పాశం చిన్న భరత్, కొవ్వూరి అశోక్, బండారి ఉదయ్, నిమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం ఏకైక లక్ష్యం

■ ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య



**గార్ల, నవభూమి, ఆగస్టు 22:** గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే ధృఢమైన సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గార్ల మండలం చిన్న బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టుకుంట తండా లో 12 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన అంగన్వాడీ భవనానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఎన్నికల మ్యానుఫ్యాక్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అభివృద్ధి పరచాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజా ప్రయోజనాలను కోరే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కనకయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, గార్ల ఎం పి డి ఓ మంగమ్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో ఆర్బీవీఆర్ఆర్ జయంతి వేడుకలు

- రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 22:** పేద వర్గాలకు విద్యాభివృద్ధి కోసం రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఎనలేని కృషి చేశారని ఆర్బీవీఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ జాయింట్ సెక్రెటరీ మూగల రఘునందన్ రెడ్డి కొనియాడారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 156వ జయంతి వేడుకలు శుక్రవారం చందానగర్ లోని రెడ్డి కాలనీలో ఘనంగా జరిగాయి. విగ్రహ స్థాపకులు, రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ జాయింట్ సెక్రెటరీ మూగల రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. రఘునందన్ రెడ్డితో పాటు పలువురు రెడ్డి సంఘం నాయకులు, కాలనీ నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మూగల రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం పరిపాలనలో 14 ఏళ్ల పాటు హైదరాబాద్ కొత్వాల్ (పోలీస్ కమిషనర్) గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించి గొప్ప పేరు ప్రతిష్టలు పొందారని అన్నారు. బాలికల విద్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి తన స్వంత నిధులతో పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పి హాస్టళ్లను కట్టించారని కొనియాడారు. బాలికలు చదువుకోవాలనే తపనతో కుల, మతాలకు అతీతంగా అనేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీకి రాజ బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ (టి.ఎస్.పి.ఎ.)గా నామకరణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బద్దం కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎం.నాగిరెడ్డి, రంగారెడ్డి, డి.నగేష్, రెడ్డి కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.